

# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 224 పేజీలు : 8 వెల : రూ.2/- మంగళవారం 08 సెప్టెంబర్ 2026 వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో

# నడిపిద్దాం

- స్వర్ణాంధ్ర విజన్-2047తో ముందుకు
- విజన్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేద్దాం
- కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీకి బలం
- టీడీపీ కార్యకర్త హుషారుగా ఉండాలి
- ప్రతి నియోజకవర్గానికి కోటి కేటాయింపు
- టెక్నాలజీతో వందేళ్ల పనిని పదేళ్లలోనే
- వైసీపీది ఉగ్రవాదుల తరహా పాలిటిక్స్
- ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో నేతలకు దిశానిర్దేశం




**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** తెలుగుదేశం పార్టీ నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల రాజకీయ, ఆర్థిక సాధికారతకు కృషి చేయాలని, అదే సమయంలో స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని స్పష్టం చేశారు. కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని, వారిని నిరాశకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "టీడీపీ కార్యకర్త హుషారుగా ఉంటే గెలుపును ఎవరూ ఆపలేరు. కార్యకర్తల్లో చాలా మంది పేదవారు ఉన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు వారికి అందేలా చూడాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగా పనిచేసిన వారికి, అక్కడి పరిస్థితులను బట్టి టికెట్లు కేటాయిస్తాం. వారు వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యేలు ప్రోత్సాహం, మార్గనిర్దేశం మిగతా2లో...

## పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు

# ఒకే నిబంధన

### - గ్యాస్ వినియోగదారులకు కేంద్రం తీపికబురు



**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు అక్కడ 45 రోజుల వ్యవధి ఉండేది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నింటికీ ఇక 25 రోజుల నిబంధనే అమల్లో ఉంటుంది. ఈ మార్పును మిగతా2లో...

## ఎన్సీసీఎఫ్ ఎండీతో మంత్రి మనోహర్ చర్చలు



### - రాష్ట్రంలో నిత్యావసరాల సరఫరా, ధరల నియంత్రణపై చర్చ

**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సిసిఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్‌ని మిగతా2లో...

## ఏపీ వక్ఫ్ బోర్డు డిజిటల్ పాలనలో

# మరో ముందడుగు

- త్వరలో వెబ్‌సైట్, మొబైల్ యాప్ ప్రారంభం
- ఇన్‌స్పెక్టర్ ఆడిటర్లు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
- ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక ముందడుగు పడిందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. బోర్డు సేవలు, కార్యకలాపాలను డిజిటలైజ్ చేసేందుకు ప్రత్యేకంగా వెబ్‌సైట్, మొబైల్ యాప్ రూపొందించామని, త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించేందుకు సన్నాహాలు మిగతా2లో...

## ఏపీలోని పలు ప్రాంతాలకు

# భారీ వర్ష సూచన



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు కీలక జిల్లాలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రెడ్ అలర్ట్ జారీ చేసింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో రాబోయే మూడు గంటల్లో వాతావరణం ఒక్కసారిగా మారనుందని హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో మిగతా2లో...

## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను

# అడ్డుకోవద్దు

### - రాష్ట్ర హోం శాఖకు తెలంగాణ హైకోర్టు నోటీసులు


2లో



# నిరుద్యోగులపై బురదజల్లుతారా?

### కష్టపడి మెగా డీఎస్సీ సాధించారు

### ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఫైర్

**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** మెగా డీఎస్సీలో ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను, వారి విజయాన్ని అవమానించేలా వైసీపీ నేతలు చౌకబారు ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరమని ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మెగా డీఎస్సీ సాధించిన అభ్యర్థులను వేధించడం, వారిపై బురదజల్లడాన్ని వైసీపీ నేతలు వెంటనే మానుకోవాలని హితవు పలికారు. 2018 డీఎస్సీలో తృటిలో ఉద్యోగం కోల్పోయినప్పటికీ నిరాశ చెందకుండా.. ఏడేళ్ల పాటు పట్టుదలతో, రాత్రింబవళ్లు తేడా లేకుండా చదివి ఎన్నో త్యాగాలు చేసి 2025 మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని మంత్రి కొనియాడారు. వారి విజయాన్ని స్వార్థ రాజకీయాల కోసం మిగతా2లో...

## తాతా మధును

# బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలి

### - సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:మన జనప్రగతి సెప్టెంబర్ 07:** శాసనసభ స్పీకర్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా మిగతా2లో...

# అసెంబ్లీలో స్పీకర్ కంటతడి



**హైదరాబాద్:మన జనప్రగతి సెప్టెంబర్ 07:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీ భావం తెలిపారు. ఈక్రమంలోనే స్పీకర్ భావోద్వేనికి గురైయ్యారు. స్పీకర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. బీజేపీకి కూడా బాధ్యత ఉందని చెప్పారు. బీజేపీ నేతలు సభకు సహకరించాలని కోరారు. స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అవమానిం చడంపై బీజేపీ వైఖరి చెప్పాల ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారని ధ్వజమెత్తారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయ డం దుర్మార్గమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ రూల్స్ పాటించలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ రూల్స్ పాటించట్లేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహించారు. అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది.

మనజనప్రగతి

08- 09 - 2026

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అందించాలి. ప్రజలు మెచ్చే విధంగా కార్యకర్తలకు న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే బాధ్యతను మంత్రులు తీసుకోవాలని, లేనిపక్షంలో వారే జవాబుదారీగా ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్‌కు నియోజకవర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలు తమ ఆలోచనలతో విలువ జోడించాలని (వాల్యూ ఎడిషన్) సూచించారు. "విజన్ ప్లాన్ అమలు చేస్తే అభివృద్ధి సాధ్యమవడమే కాదు, ఎన్నికల్లోనూ గెలుపు ఖాయం. పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గించడమే ఈ విజన్ ప్రధాన లక్ష్యం. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ, ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి చొప్పున కేటాయించాలని నిర్ణయించాం" అని తెలిపారు.కేంద్ర మంత్రులుగా ఉన్నవారు జాతీయ స్థాయిలో శాఖలను పర్యవేక్షిస్తున్న స్ఫూర్తితోనే తమ జిల్లాలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల్లో ఉన్నత విద్యావంతులు, రిటైర్డ్ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు ఉన్నారని, వారంతా తమ అనుభవంతో విజన్ డాక్యుమెంట్లను అధ్యయనం చేసి, వినూత్నంగా ఆలోచించాలని కోరారు. "వందేళ్లలో జరిగే పనులను పదేళ్లలో పూర్తి చేసే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది. ప్రతి ఎమ్మెల్యే అకుంఠిత దీక్షతో పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు" అని చంద్రబాబు అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చినట్లు ఆయన గుర్తుచేశారు.

మరోవైపు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కేవలం గౌరవం ఇవ్వడమే కాకుండా, వారికి రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించడమే అధినేత చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళగిరిలో జరిగిన టీడీపీ లీడర్‌షిప్ శిక్షణా సదస్సులో 'రాజకీయ, ఆర్థిక సాధికారత' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. 2040 నాటికి దేశంలో సాధారణ తలసరి ఆదాయం రూ.50 లక్షలకు చేరితే, టీడీపీ కార్యకర్తల కుటుంబాల ఆదాయం నీతివంతమైన మార్గాల్లో రూ.75 లక్షలు దాటాలనేది చంద్రబాబు ఆకాంక్ష అని ఏలూరి వెల్లడించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా నిరంతరం ప్రజల్లో ఉండే కోటి మందికి పైగా సభ్యులున్న ఏకైక పార్టీ టీడీపీ అని ఆయన కొనియాడారు. కార్యకర్త ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. నారా లోకేశ్ ఆలోచనతో కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, తల్లిదండ్రులను కోల్పోయిన కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. టీడీపీ సభ్యత్వ కార్డు కేవలం గుర్తింపు మాత్రమే కాదని, అది ఆ కుటుంబానికి పార్టీ ఇస్తున్న బీమా, విద్య, వైద్య, ఉపాధి భరోసా అని వర్ణించారు. సాధారణ విద్యార్థి నాయకుడిగా ఉన్న తనకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా, కేవలం ప్రతిభ ఆధారంగా మూడుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబుదేనని ఏలూరి గుర్తుచేసుకున్నారు. పార్టీలో సిఫార్సులకు తావులేదని, ప్రతిభకే పట్టం కడతారని స్పష్టం చేశారు. నారా లోకేశ్ నేతృత్వంలో 'కార్యకర్తే అధినేత' అనే సిద్ధాంతంతో నవతరం నాయకత్వాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ "నా తెలుగుదేశం - నా బాధ్యత" అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# అమరావతిపై నాకు అభ్యంతరం లేదు..

**మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు**

**ఆ రెండు ముమ్మాటికీ ఫ్యాక్షన్ పార్టీలే..**

**ప్రజలకు గోరంత, తమకు కొండంత**

**విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** "అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే" అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఆయన... భవిష్యత్ కార్యాచరణపై మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని.. ఏపీని రూ. 12 లక్షల కోట్ల అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకే తమ కొత్త పార్టీ ఉద్భవిస్తోందని స్పష్టం చేశారు. కేవలం రెడ్డి, కమ్మ సామాజిక వర్గాల వారే సీఎం స్థానంలో ఉండాలా? ఆయన ప్రశ్నించారు. బీసీలతో సహా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని... తమ పార్టీలో ఏకంగా 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఆయన మరొక సంచలన ప్రకటన చేశారు. తన పార్టీకి తాను సీఎం అభ్యర్థిని కాదని స్పష్టం చేశారు. బాల్ థాకరే తరహాలో కేవలం 'మెంటర్' గా మాత్రమే దిశానిర్దేశం చేస్తానని తేల్చిచెప్పారు. తన కుటుంబ సభ్యులు ఎవరూ కూడా పదవుల్లో ఉండరని స్పష్టం చేశారు. రాష్ట్రం విడిపోయినప్పుడు రూ. 1.02 లక్షల కోట్లుగా ఉన్న అప్పులు, గత 12 ఏళ్ల పాలనలో రూ. 12 లక్షల కోట్లకు ఎలా చేరాయని... ఆ సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందని ప్రశ్నించారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి అద్దెలను అదుపులోకి తీసుకురావడమే తమ పార్టీ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో తాను ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీ జెండా, అజెండాను ప్రకటించే ముందు, రాష్ట్రంలోని సమస్యలను ప్రజల ముందు ఉంచుతానని స్పష్టం చేశారు. ఏపీకి ఇప్పుడు మూడో ప్రత్యామ్నాయం ఎంతో అవసరమని, ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తానని ఆయన తెలిపారు. విజయవాడలో సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని విజయసాయిరెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయం మొత్తం రెండు పార్టీల చుట్టూనే తిరుగుతోందని, వైసీపీ, టీడీపీల మధ్య ఫ్యాక్షన్ తరహా యుద్ధం జరుగుతోందని ఆరోపించారు. ఈ పార్టీలకు పోలీసులు కూడా మద్దతు ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. టీడీపీ, వైసీపీలు ఫ్యాక్షన్ కుటుంబ రాజకీయ పార్టీలని విజయసాయిరెడ్డి అభివర్ణించారు. ఆరు కోట్ల ప్రజానీకం, రాష్ట్ర సంపదను ఏ పార్టీ దోచుకోవాలనే హక్కు కోసం ఈ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రజలకు గోరంత, తమకు కొండంత" అన్నట్లుగా ఈ పార్టీల తీరు ఉందని, అందుకే రాష్ట్రానికి మరో రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

# 28 జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం

**స్థానిక సమరానికి టీడీపీ సన్నద్ధం**



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సర్వసన్నద్ధమవుతోంది. ఈ దిశగా ఎన్నికల కసరత్తును వేగవంతం చేస్తూ, రాష్ట్రంలోని 28 జిల్లాలకు పార్టీ ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఈసారి సరికొత్త వ్యూహాన్ని అనుసరించడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఈసారి అభ్యర్థుల ఎంపిక బాధ్యతను సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కాకుండా ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని ఇతర కీలక నేతలకు అప్పగించారు. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారం, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను క్రియాశీలం చేయడంతో పాటు మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం వంటి కీలక బాధ్యతలను ఈ ఇన్‌ఛార్జ్‌లు నిర్వర్తించనున్నారు. విజయనగరానికి ఎంపీ చింతకాయల విజయ్, తూర్పుగోదావరికి దేవినేని ఉమామహేశ్వరరావు, పల్నాడుకు కొనకళ్ల నారాయణ, పశ్చిమగోదావరికి ఎంపీ భాష్యం రామకృష్ణ వంటి పలువురు సీనియర్లకు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ఎన్నికలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం నేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నేతలు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఫలితాల్లో ఏమాత్రం తేడా వచ్చినా సహించేది లేదని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. త్వరలోనే తాను కుప్పంలో పర్యటిస్తానని కూడా చంద్రబాబు వెల్లడించారు.

# యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

**ప్రయాణికులతో వెళుతున్న వాహనం బోల్తా**

**12 మంది మృతి, పదుల సంఖ్యలో గాయాలు**



**బాఘ్‌పత్,మన జనప్రగతి సెప్టెంబర్ 07:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బాఘ్‌పత్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ప్రయాణి కుల తో వెళుతున్న ఓ పికప్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయ పడ్డారు. రాజస్థాన్ నుంచి 32 మంది ప్రయాణికులతో బదౌన్‌కు బయలుదేరిన పికప్ వాహనం,. సోమవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటల సమయంలో ఖేక్డా పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాగానే ప్రమాదానికి గురైంది. వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో బోల్తా పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖేక్డా, బాఘ్‌పత్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారని, ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మేల్కొనేలోపే వాహనం బోల్తా పడిందని క్షతగాత్రులు తెలిపారు. అయితే, వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని డ్రైవర్ పేర్కొంటున్నాడు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగి స్తున్నారు. మృతుల వివరాలను సేకరిస్తున్నామని, బాధితుల కుటుంబ సభ్యుల సమాచారం కోసం 9454417383 నంబర్‌లో సంప్రదించాలని బాఘ్‌పత్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఒకే నిబంధన

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) ఈ నిబంధనను అమలు చేయనున్నాయి. రీఫిల్ బుకింగ్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తేడా ఇక ఉండదు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రీఫిల్ బకాయిలు కూడా గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీంతో 45 రోజుల నిబంధనను సడలించినట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. దీంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధిని కేంద్రం తీసుకొచ్చింది. ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో ఆ పరిమితిని తొలగించింది.

## ఎన్సీసీఎఫ్ ఎండీతో మంత్రి మనోహర్ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల సరఫరా తీరు, ధరల నియంత్రణ, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా సరుకులు అందుబాటులో ఉండేలా తీసుకోవాల్సిన పటిష్ట చర్యలపై చర్చించారు. ప్రజలందరికీ నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనలో కేంద్ర ప్రభుత్వ సంస్థల సహకారాన్ని మరింత విస్తృతం చేస్తూ, భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా ముందుకు వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరేతోనూ మంత్రి నాదెండ్ల మనోహర్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన ఆహార, పౌర సరఫరాలు, వినియోగ దారుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా, కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం, సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఈ భేటీలో నిర్ణయించారు.

## ఏపీ వక్ఫ్ బోర్డు డిజిటల్ పాలనలో మరో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో సీఈఓ యాకూబ్ ఖాజీ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఆడిటర్లు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో చైర్మన్ అబ్దుల్ అజీజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సందేశం అందించారు. చైర్మన్ మాట్లాడుతూ, కొత్త వ్యవస్థను ప్రారంభించడం ఒక్కటే కాదని, దాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం కూడా అంతే ముఖ్యమని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ డిజిటల్ మార్పులో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొనసాగుతున్న డిజిటల్ గవర్నెన్స్‌కు అనుగుణంగా వక్ఫ్ బోర్డులోనూ ఆధునిక సాంకేతిక విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అధికారిక ప్రారంభానికి ముందే సిబ్బందిని కొత్త వ్యవస్థ వినియోగానికి సిద్ధం చేస్తున్నామని, తద్వారా పరిపాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. చైర్మన్ సందేశం అనంతరం ప్రాక్టికల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి, వెబ్‌సైట్, మొబైల్ యాప్ వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. లాగిన్, సమాచార నమోదు, ఇప్పటికే ఉన్న వివరాల పరిశీలన, అప్‌డేషన్, క్షేత్రస్థాయి సమాచారాన్ని డిజిటల్ వ్యవస్థలో పొందుపరిచే విధానాలను దశలవారీగా వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఆడిటర్లు, సిబ్బంది లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీఈఈ అబ్దుల్ ఖాదిర్ పాల్గొన్నారు.

## ఏపీలోని పలు ప్రాంతాలకు భారీ వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. సోషల్ మీడియా ద్వారా ప్రజలను అప్రమత్తం చేసింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాలపై ప్రభావం అధికంగా ఉండనుందని విపత్తుల సంస్థ పేర్కొంది. ముఖ్యంగా గురజాల, మాచర్ల, దర్శి, కందుకూరు, ఒంగోలు, బాపట్ల, గుంటూరు, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేటతో పాటు వాటి పరిసర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వర్షంతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీఎస్డీఎంఏ విజ్ఞప్తి చేసింది. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఉరుములు, మెరుపులు వస్తున్న సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద, ఇతర తాత్కాలిక షెడ్ల కింద నిలబడటం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేసింది. ప్రజలు వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలని కోరింది.

## నిరుద్యోగులపై బురదజల్లుతారా?

(మొదటి పేజీ తరువాయి)

అవమానించడం తగదని మండిపడ్డారు. అప్లికేషన్ల స్వీకరణ నుంచి మెరిట్ జాబితా విడుదల వరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేసిందని స్పష్టం చేశారు. మెరిట్, అర్హత ప్రాతిపదికన ఉద్యోగాలు సాధించిన వారి కష్టాన్ని ప్రశ్నించడం ఆయా అభ్యర్థుల కుటుంబాల త్యాగాలను అవమానించడమేనని ధ్వజమెత్తారు.

యువత భవిష్యత్తుతో రాజకీయ క్రీడలొద్దని, అభ్యర్థుల ఆవేదనను గ్రహించి జగన్ తక్షణమే తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు.

## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

**హైదరాబాద్:మన జనప్రగతి సెప్టెంబర్ 07:** తెలంగాణ అసెంబ్లీ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఉద్రిక్తతల పై రాష్ట్ర హోం శాఖకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఎమ్మెల్యేలపై పోలీసులు చర్యలు తీసుకోవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులను గుర్తించాలని, ఈ ఘటనపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ అంశంలో డిజిపి నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చూడలేకపోతున్నారని సీఎం అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని.. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
08- 09 - 2026

## మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 07:-** జిల్లా ప్రజలు మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం కాలుష్య రహిత వినాయక చవితి అనే నినాదంతో కూడిన పోస్టర్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాలని,రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటిల్లుతోందన్నారు.పి.ఓ.పి విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం, సల్ఫర్, మెగ్నీషియం మరియు సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవని, ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని, వాటి ప్రభావం మానవులపైనే కాకుండా మొక్కలు మరియు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు.ఈ నేపథ్యంలో పీఓపీతో చేసిన వినాయక విగ్రహాలకు బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య,అనురాధ,తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారాలు అందించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని పరిస్థితుల్లో, కారణాలను పూర్తిగా వివరించి పిటిషనర్లకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోని, ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, అనురాధ,శివప్రసాద్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియం వద, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 104 ఫిర్యాదులు: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 104 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని,సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సిఐలు శివశంకర్, ఇస్మాయిల్,మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

## మదనపల్లెకు హంద్రీనీవా జలాలు

**- తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యం: కలెక్టర్**



**మదనపల్లె, మన జనప్రగతి, సెప్టెంబర్ 07:-** మదనపల్లె ప్రజల తాగునీటి అవసరాల కోసం చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ట్యాంక్‌ను పరిశీలించిన ఆయన పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ట్యాంక్‌లోని పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా వచ్చే నీటిని మదనపల్లె పట్టణ తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యంగా వినియోగించాలని స్పష్టం చేశారు. నీటి నిల్వ, శుద్ధి, సరఫరా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్సీ వెంకట్రామయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వైరల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండలో ప్రజారోగ్య సేవలను బలోపేతం చేయాలి

**● పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య బీమా కల్పించాలి**



**దేవనకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 07:-** దేవనకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతను వెంటనే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని దేవనకొండ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మండలంలోని ప్రజారోగ్య సమస్యలను కర్నూలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మండల పరిధిలో 44 గ్రామాలు ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు వైద్యం కోసం దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్నారని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతతో పాటు అవసరమైన వైద్య సేవలు, సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ తదితర అవసరమైన సిబ్బందిని నియమించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. గర్భిణీలు, ప్రసూతి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అత్యవసర సమయాల్లో తక్షణ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గ్రామాల పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వారికి ఆరోగ్య బీమా, రక్షణ పరికరాలు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, భద్రతా సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కమిటీ ప్రతినిధులు తెలిపిన సమస్యలను జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్వీకరించి,అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కారమై 44 గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కాకర్ల శాంతికుమార్, సంపత్, ప్రకాష్, కిరణ్, రాజేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని గణాంకాల్లో చూపిస్తున్నాం

**● రెండేళ్లలో 90 శాతం హామీలు అమలు: మంత్రి సవిత**




**మంగళగిరి/అమరావతి, మన జనప్రగతి, సెప్టెంబర్ 07:-** ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రెండేళ్లలోనే 90 శాతం అమలు చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ఆమె మాట్లాడుతూ రైతులు, మహిళలు, విద్యార్థులు, బీసీలు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఏటా రూ.15 వేల చొప్పున అందిస్తున్నామని, రెండేళ్లలో రూ.20,090 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు రూ.14,664 కోట్ల పెట్టుబడి సాయం అందించామన్నారు. మహిళల ఉచిత ప్రయాణం కోసం రూ.3,218 కోట్లు ఖర్చు చేశామని, దీపం-2 కింద 4.57 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని పేర్కొన్నారు.బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని, బీసీ ప్రొటెక్షన్ యాక్ట్-2026 తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు పింఛన్లు, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచడంతో పాటు 1,750 మందికి మూడు చక్రాల వాహనాలు అందించామని తెలిపారు.

## క్వార్టర్ ఫైనల్స్‌కు కత్తె కొట్టాల, హిందూపూర్ ఇండియన్ స్టార్స్

**- ఉత్కంఠగా సాగిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్**



**ధర్మవరం, మన జనప్రగతి, సెప్టెంబర్ 07:-** ధర్మవరం ఆర్డీటీ మైదానంలో జరుగుతున్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3లో సోమవారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. కత్తె కొట్టాల, హిందూపూర్ ఇండియన్ స్టార్స్ జట్లు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.తొలి మ్యాచ్‌లో కత్తె కొట్టాల జట్టు 123/2 పరుగులు చేయగా, ఇండిపెండెన్స్ తాడిమర్రి జట్టు 94/4 పరుగులకే పరిమితమైంది. దీంతో కత్తె కొట్టాల 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. కత్తె కొట్టాల ఆటగాడు భార్గవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.రెండో మ్యాచ్‌లో పిటిపి ఫ్రెండ్స్ XI 106/7 పరుగులు చేయగా, హిందూపూర్ ఇండియన్ స్టార్స్ 109/3 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో గెలిచింది. ఆ జట్టు ఆటగాడు అయ్యాజ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.కార్యక్రమంలో బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పోతుకుంట రాజు తదితరులు పాల్గొని ఆటగాళ్లను అభినందించారు.



## ధర్మవరంలో నేడు మెగా జాబ్ మేళా

**-100కు పైగా కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు**

**ధర్మవరం, మన జనప్రగతి, సెప్టెంబర్ 07:-** ధర్మవరం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంస్కృతి సేవా సమితి సహకారంతో బత్తలపల్లి రోడ్డులోని సీబీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు మేళా ప్రారంభమవుతుంది.జాబ్ మేళాలో 100కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయి. 10వ తరగతి నుంచి పీజీ, బీటెక్, ఐటీఐ, డిప్లొమా, నర్సింగ్ తదితర విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 ఏళ్ల యువత పాల్గొనవచ్చు. అర్హతను బట్టి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వేతన అవకాశాలు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.గత ఏడాది నిర్వహించిన జాబ్ మేళాకు 5 వేల మందికి పైగా హాజరై, 2 వేల మందికి పైగా ఉద్యోగాలు పొందారని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈసారి మరింత భారీగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ జి. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అభ్యర్థులు విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్, రెండు ఫొటోలు వెంట తీసుకురావాలని సూచించారు.

## క్రైమ్ సబ్ఇన్‌స్పెక్టర్ ఆసిఫ్ చాకచక్యం

**● 24 గంటల్లో మిస్సింగ్ బంగారం రికవరీ**

**● ఫిర్యాదు నుంచి రికవరీ వరకు.. 24 గంటల్లోనే ముగిసిన కేసు**



**పటాన్ చెరువు మన జనప్రగతి సెప్టెంబర్ 07:-** పరిధిలో మిస్సింగ్ అయిన బంగారు ఆభరణాల కేసును పటాన్‌చెరు పోలీసులు వేగంగా విచారించి కేవలం 24 గంటల్లోనే ఆచూకీ కనుగొని బాధితుడికి అప్పగించారు.ఫిర్యాదు అందిన వెంటనే పటాన్‌చెరు క్రైమ్ సబ్ఇన్‌స్పెక్టర్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. సంబంధిత వ్యక్తుల వివరాలు,ఇతర ఆధారాలను పరిశీలించి మిస్సింగ్ అయిన బంగారు ఆభరణాలను గుర్తించారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. బాధితుడు పోలీసుల తక్షణ స్పందన, సమర్థవంతమైన దర్యాప్తుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కేవలం 24 గంటల్లోనే బంగారు ఆభరణాలను గుర్తించి తిరిగి అప్పగించిన క్రైమ్ ఎస్ఐ ఆసిఫ్ చొరవ, నిబద్ధత, వేగవం తమైన చర్యలను ప్రశంసిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రజలు తమ విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద ఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. పటాన్‌చెరు పోలీసుల వేగవంతమైన చర్యలపై వినోద్ కుమార్, నాగ మునయ్య యదవ్, బాలు యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ పోలీసు శాఖ పనితీరును అభినందించారు. ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని అధికారులు తెలిపారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించండి:

# జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**మదనపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-మదనపల్లె లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఫిర్యాదులు స్వీకరించారు.మొత్తం వచ్చిన 88 ఫిర్యాదులలో భూ వివాదాలు 39, కుటుంబ వివాదాలు 16, ఆర్థిక వివాదాలు 12, పరిపాలనా సంబంధిత సమస్యలు 8, మోసాలు 6, న్యూసెన్స్ 3,ఇతర సమస్యలు 3,మరియు వేధింపులు 1 ఉన్నాయని తెలిపారు.భూకబ్జాలు, వడ్డీ వేధింపులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.బాధితులకు సత్వర న్యాయం అందించాలని, సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ ఫిర్యాదులపై విచారణను వేగంగా పూర్తిచేసి, సంబంధిత నివేదికలను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## టీడీపీ ప్రజాప్రతినిధుల లీడర్షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-విజయవాడలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన టీడీపీ ప్రజాప్రతినిధుల లీడర్షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశంలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మరింత చేరువగా పనిచేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం,క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయడం వంటి పలు ముఖ్యమైన అంశాలపై నాయకత్వం దిశానిర్దేశం చేసింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ గారి మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజాప్రతినిధి సమన్వయంతో పనిచేయాలి అనే సంకల్పంతో సమావేశం నిర్వహించారు .

## గృహ ప్రవేశ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి దేవనాథరెడ్డి రెడ్డి



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 07** :-చిన్నమండెం మండలం కేసాపురం గ్రామం రెడ్డివారిపల్లె లో జరిగిన బత్తల మల్లికార్జున గృహ ప్రవేశ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి,మండల కన్వీనర్ గోవర్ధన్ రెడిబిపాల్గొని శుభాకాంక్షలు తెలిపారు .నిరంజన్ రెడ్డి,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్కా అంజనప్ప,నర్సరీ రమణ,మహేంద్ర ,విజయ్,రమణ,శివ,ఆనంద రెడ్డి,రాజా తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడితే కేసులు

### - సిద్ధవటం ఎస్సై హారిక హెచ్చరిక



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ డీకేటీ భూములను అక్రమంగా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని సిద్ధవటం ఎస్సై హారిక హెచ్చరించారు. సో మవారం సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ, ఒకరి భూమిని మరొకరు ఆక్రమించి గ్రామాల్లో గొడవలకు కారణం కావద్దని సూచించారు. ఇటీవల మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించినట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో అక్రమ కబ్జా నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు.

# పేకాట స్థావరంపై ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసుల దాడి

### - 9 మంది అరెస్ట్..రూ.96,520 నగదు,8 సెల్‌ఫోన్లు స్వాధీనం



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసులు దాడి చేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.96,520 నగదు, 8 సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల మేరకు..జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు ఏఎస్పీ విభు కృష్ణ, ఐపీఎస్ పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆదివారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో పెద్దరెడ్డిగారి బాల వంశీ (38), షైక్ మహబూబ్ పీర్ (29), నంద్యాల మహమ్మద్ గౌస్ (32), పసుపుల శ్రీనివాసులు (52), మాలేపాటి వెంకట సుబ్బయ్య (61), చింతపల్లి రాము మహాన్ (56), మల్లె నాగయ్య (36), చందా వెంకటేశ్వర రెడ్డి (35), గడ్డం కేశవ (68) ఉన్నట్లు పోలీసులు తెలిపారు.వీరిపై ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 185/2026, బీఎన్ఎస్ సెక్షన్ 112(2) రెడ్ విత్ 3(5), ఏపీ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# వినాయక మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

### - రాయచోటి అర్బన్ సీ.ఐ వెంకట చలపతి



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి సెప్టెంబర్ 07:**-రాయచోటి పట్టణంలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని అర్బన్ సీఐ బి.వి.చలపతి సూచించారు.విద్యుత్ శాఖ, ఫైర్ డిపార్ట్‌మెంట్, మైక్/లౌడ్‌స్పీకర్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతలకు,ట్రాఫిక్‌కు,ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని సీఐ వెంకట చలపతి ఎస్సైలు విష్ణు జహీర్ కోరారు.

# టీడీపీ నేతలకు రెండు రోజుల లీడర్‌షిప్ ట్రైనింగ్ కాంక్లేవ్

### - పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ముఖ్య నేతలకు రెండు రోజుల పాటు లీడర్‌షిప్ ట్రైనింగ్ కాంక్లేవ్ పేరుతో వర్క్‌షాప్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాంక్లేవ్‌ను ఇంటరాక్టివ్ వ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాప్రతినిధులు,నియోజకవర్గ నేతలకు నాయకత్వ నైపుణ్యాలు, ప్రజలతో మరింత సమర్థవంతంగా మమేకం కావడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కాంక్లేవ్‌కు సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

# శ్రీ సీతారామాలయ ప్రారంభోత్సవంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి

**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-చిట్వేలి మండలంలోని నగరిపాడు ఉప్పరపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ నిర్మాణం అనంతరం శ్రీ సీతారాముల విగ్రహాలను కొనుగోలు చేసి సమకూర్చిన రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో..ఆయురారోగ్యాలతో ఉండాలని, శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఆలయాల అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. నూతన ఆలయ నిర్మాణంతో గ్రామంలో భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగం లక్ష్మీకర్, లింగం పద్మాకర్ గ్రామస్థులు, భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల దరఖాస్తులకు గడువు పెంచాలి

### • ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమల రంగారెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-పింఛనుదారులు కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న పింఛన్ల మంజూరు ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గడువు ప్రకటించిందని, అయితే నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకోవడంలో కొంతమంది ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ..పింఛన్ల దరఖాస్తులకు నెలాఖరు వరకు సమయంయిస్తే అర్హులైన ప్రతిఒక్కరూ తమకు సంబంధించిన కేటగిరీ ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకుని పింఛన్లు మంజూరు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు తదితర వివిధ కేటగిరీలకు చెందిన పింఛనుదారులు తమ అర్హతలను నిరూపించుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.అలాగే తమకు వర్తించే కేటగిరీకి సంబంధించిన గ్రూపులో నమోదు చేసుకుని,అవసరమైన పత్రాలను అధికారులకు సమర్పించి పింఛన్ మంజూరు చేయించుకోవాలని తెలిపారు.పింఛనుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సమానంగా అవకాశం కల్పించి పింఛన్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పింఛనుదారుల సమస్యను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం గడువు పొడిగిస్తే అందరికీ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రంగారెడ్డి సూచించారు.

# పింఛన్లు దరఖాస్తు తేది సెప్టెంబర్ 30 వరకు పొడిగించాలి



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 07:**-ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు అన్ని రకాల పించన్దార్లకు కొత్త పించన్లు మంజూరు కోసం దరఖాస్తు పెట్టుకొనేందుకు సెప్టెంబర్ 16 తేది వరకు మాత్రమే అవకాశం ఇచ్చిందని, 30వ తేదీ వరకు గడువు పొడిగించాలని ఏపీ వికలాంగులు, పించన్దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జె.యన్. ఆంధ్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.చిట్వేలి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కులం, ఆదాయ ధ్రువీకరణ, ఇతర సర్టిఫికెట్ లు స్వర్ణ గ్రామ వార్డు సచివాలయం లో పొందాలంటే 10 రోజులు నుండి 15 రోజులు సమయం పడుతుందని పించన్దార్లు దరఖాస్తు పెట్టుకొనే తేది సెప్టెంబర్ 30 వ తేది వరకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కోసం 2025 నుండి హాస్పిటల్ కీ వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని వచ్చినా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఇంతవరకు మెడికల్ సర్టిఫికెట్ లు ఇవ్వలేదన్నారు. అర్హులైన దివ్యాంగులకు స్వర్ణ గ్రామ, వార్డు అధికార్లు ద్వారా పరిశీలన చేసి పింఛన్లు మంజూరు చేయాలన్నారు. వికలాంగులు నివసించుటకు సొంత ఇండ్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు పంచాయతీ ప్రాంతలో 3 సెంట్లు ఇంటి స్థలము,ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్కా ఇండ్లు మంజూరు చేయాలన్నారు.నిరుపేద దివ్యాంగులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని, నిరుద్యోగ దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు మహిళా చైర్మన్ కె.నాగమణి,యం.సుబ్బారాయుడు,ఆర్.నరసింహ రాజు,కె.పెద్దయ్య నాయుడు,జె.విశ్వనాథ్,డి.శంకర్ రెడ్డి,రత్నమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

# కౌలు రైతులను వెంటనే ఆదుకోవాలి

### - ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్: తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ




**ఉరవకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 07**:-ఉరవకొండ మండలంలోని కౌలు రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సంఘం నాయకులు ఉరవకొండ తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండల పరిధిలో దేవాలయ భూములతో పాటు ఇతర భూములను కౌలుకు తీసుకుని అనేక కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని, సాగు చేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన కౌలు రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ వెంటనే సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయాలని, ప్రతి కౌలు రైతు సాగు వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసి పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయడంతో పాటు పాత రుణాలను మాఫీ చేయాలని కోరారు.అలాగే హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని చెరువులకు నీటిని విడుదల చేయాలని, అర్హులైన కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. వర్షాభావం కారణంగా పశువులకు మేత కొరత ఏర్పడుతున్నందున మండలంలో వెంటనే పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.కౌలు రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు నాయకులు వెంకటేష్, రంగారెడ్డి, ఎర్రమ్మ, సుంకన్న, తిప్పమ్మ, సీనప్ప, నాగవేణి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
08- 09 - 2026

# సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ 14 పిటిషన్లకు సత్వర పరిష్కారం చేయాలి

**● పిటిషన్లపై విచారణ..అర్జీదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు ● అధికారుల స్థాయిలో జరిగిన లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఆదేశాలు ● జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**



**మదనపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ,సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా గుర్తించిన పిటిషన్లపై జిల్లా స్థాయిలో విచారణ చేపట్టి సత్వర పరిష్కారం మార్గాలు చూపుతున్నట్లు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు.సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా జిల్లాకు పంపిన పిటిషన్లపై జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సంబంధిత అధికారులు, అర్జీదారులతో స్వయంగా విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 14 పిటిషన్లను విచారించి పరిష్కార మార్గాన్ని చూపారు.సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా పరిశీలన అనంతరం జిల్లాకు సంబంధించిన పిటిషన్లలో అధికారులు, సంబంధిత శాఖల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలించారు. ప్రతి పిటిషన్‌కు సంబంధించిన అధికారులను, అర్జీదారులను వ్యక్తిగతంగా పిలిపించి సమస్యను పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు.అధికారుల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు గుర్తించిన సందర్భంలో వాటిని తక్షణమే సరిదిద్ది, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిబంధనల ప్రకారం అధికారులు తీసుకున్న నిర్ణయం సరైనదిగా ఉన్న సందర్భంలో, సంబంధిత చట్టాలు, నిబంధనలను అర్జీదారులకు స్పష్టంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో పరిశీలించి, నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అర్జీదారులకు ప్రభుత్వ నిర్ణయాలు, నిబంధనలపై స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా పారదర్శకతను పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కేఆర్‌ఆర్సి ఎస్డిసి మరియు జిల్లా పీజీఆర్ఎస్ నోడల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,పిజిఆర్ఎస్ విభాగం సిబ్బంది,సంబంధిత అధికారులు,అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రి కుటుంబ సభ్యులు

**- నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం**






**రాయచోటి మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మంత్రి అనుచరుడు రాజు కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు మంత్రి సతీమణి హరితమ్మ, మేనల్లుడు మౌర్యారెడ్డి, కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులను సన్నద్ధం చేయండి

**● జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి,పి.రవీంద్రనాథ్ రెడ్డి**



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 07:–**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సన్నద్ధం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. కడప నగర శివార్లలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో సోమవారం వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, వైఎస్సార్‌సీపీ సీసీ సభ్యుడు కే. సురేష్ బాబు, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచడంపై రవీంద్రనాథ్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. స్థానిక సమస్యలను గుర్తించి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నాయకులతో చర్చించారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీకి బలమైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు సూచించారు.

# పెన్నహోబిలం,ఆమిద్యాలలో వైభవంగా ఉట్ల మహోత్సవం

**● సెప్టెంబర్ 8,9 తేదీల్లో వేడుకలు**



**ఉరవకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 8, 9 తేదీల్లో ఉట్ల మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణాధికారి రమేష్‌బాబు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి వివరాలను వెల్లడించారు.సెప్టెంబర్ 8న ఉదయం 9 గంటలకు ఆమిద్యాల గ్రామం నుంచి శ్రీ స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా పెన్నహోబిలం దేవస్థానానికి చేరుకుంటాయి. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో ఉట్ల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సవం అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలు తిరిగి ఆమిద్యాల గ్రామానికి బయలుదేరుతాయి.సెప్టెంబర్ 9న సాయంత్రం 4 గంటలకు ఆమిద్యాల గ్రామంలో ఉట్ల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం తరఫున అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉట్ల మహోత్సవాన్ని విజయవంతం చేసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి: డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ



**బొమ్మనహల్ మన జనప్రగతి సెప్టెంబర్ 06:–** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద నూతన పింఛన్ మంజూరుకు దరఖాస్తులను అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సెప్టెంబర్ 16 తేది వరకు స్వర్ణ గ్రామం..స్వర్ణ వార్డు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,మండల డిప్యూటీ ఎంపిడిఓ వెంకటరమణ తెలిపారు,ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఓ వెంకటరమణ మాట్లాడుతూ..ఈ నెల సెప్టెంబర్ 07 తేదీ నుండి సెప్టెంబర్ 16 వరకు స్వర్ణ గ్రామ..స్వర్ణ వార్డు కార్యాలయాల్లో వృద్ధాప్య,వితంతు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు తదితర నిబంధనల పరిధిలోని అన్ని రకాల పింఛన్లను దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు,పింఛన్ దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు (దివ్యాంగ సర్టిఫికెట్,డెత్ సర్టిఫికెట్ మొదలైనవి) దరఖాస్తు ఫారమ్‌కు జత చేసి ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు,దరఖాస్తు గడువు ముగిసిన అనంతరం లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి నివేదిస్తారని,త్వరలోనే అర్హులందరికీ నూతన పింఛన్లు మంజూరు చేస్తామని డిప్యూటీ ఎంపిడివో వెంకటరమణ స్పష్టం చేశారు,మండల పరిధిలోని అర్హతైన వారు వెంటనే సమీప సచివాలయాన్ని సంప్రదించి నిర్ణీత ఫారమ్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మెగా పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ కాకినాడలో భారీ నిరసన



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–**మెగా పోలీస్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేసి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు శారదమ్మ గుడి సర్కిల్‌కు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా “లోకేష్ జాబ్ ఎక్కడ?”, “మెగా పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేయాలి” అంటూ అభ్యర్థులు నినాదాలు చేశారు. పోలీస్ ఉద్యోగాల కోసం చాలాకాలంగా సిద్ధమవుతున్న తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలని వారు కోరారు. శారదమ్మ గుడి సర్కిల్ వద్ద కొంతసేపు నిరసన తెలిపిన అనంతరం అభ్యర్థులు భారీ ర్యాలీగా కలెక్టరేట్ చేరుకుని భారీ ధర్నా నిర్వహించారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో జాప్యం కారణంగా వేలాది మంది అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని నిరసనకారులు పేర్కొన్నారు.ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటూ, పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మెగా పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేసి, నియామక ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని, వయోపరిమితి తదితర అంశాల్లో అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు.నిరుద్యోగ అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు అధికంగా చేరడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పలు భద్రత చర్యలు చేపట్టారు.

# ఆదిభిక్షు అన్నపూర్ణాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు


**- ఘనంగా రెండో వార్షికోత్సవ వేడుకలు**



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబర్ 07:–**సిద్ధవటంభాకరాపేట ప్రధాన రహదారిలోని పరమాత్మ సేవా వృద్ధాశ్రమం ప్రాంగణంలో వెలసిన శ్రీ ఆదిభిక్షు అన్నపూర్ణాదేవి ఆలయ రెండో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేద పండితులు సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం, నవగ్రహ మండపారాధనతో పాటు లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమం, రుద్ర హోమం తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వార్షికోత్సవంలో వ్యవస్థాపకులు మలిశెట్టి వెంకటరమణతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# మాధవరం-1లో వీధి దీపాలు వెలగక ప్రజల ఇక్కట్లు

**- 20 రోజులుగా ఎస్.సి.కాలనీలో ఇదే పరిస్థితి..అధికారుల స్పందనకు ప్రజల విజ్ఞప్తి**



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబరు 07:–**మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాలు వెలగక పలు ప్రాంతాలు అంధకారంలో మగ్గుతున్నాయి. ముఖ్యంగా ఎస్.సి. కాలనీలో గత 20 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పార్వతీపురం, వెంకటేశ్వరాపురం, బంగారుపేట, మాధవరం-1, ఎస్.కె.ఆర్. నగర్ తదితర ప్రాంతాల్లోనూ అక్కడక్కడా వీధి దీపాలు పనిచేయడం లేదని తెలిపారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా దొంగల భయం నెలకొనడంతో పాటు విషపురుగులు సంచరిస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడుతున్నారని పేర్కొన్నారు. వీధి దీపాల సమస్యను అధికారులు, పంచాయతీ సిబ్బంది వెంటనే పరిష్కరించి అన్ని ప్రాంతాల్లో లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన వైఎస్ మనోహర్ రెడ్డి,వైసీపీ శ్రేణులు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన వివాహ వేడుకకు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మూలి గంగిరెడ్డి, మౌళి జయసుధల ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లెపు వరప్రసాద్,పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డి,బ్రాహ్మణపల్లె మాజీ కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి తదితరులు వివాహానికి విచ్చేశారు. నూతన వధూవరులు గంగా కీర్తి,విష్ణువర్ధన్ రెడ్డిలను నాయకులు శాలువాలతో సత్కరించి, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో పార్టీ శ్రేణులు, స్థానికులతో వైఎస్ మనోహర్ రెడ్డి ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ వేడుకలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**● సెప్టెంబర్ 11 నుంచి 24 వరకు జిల్లావ్యాప్తంగా ఇంటింటి సర్వే**



**మదనపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** జిల్లాలో సెప్టెంబర్ 11 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ భవన్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ “అంగవైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్ఠు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తాము” అనే లక్ష్యంతో రెండు వారాల పాటు జిల్లావ్యాప్తంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సర్వేకు పూర్తి సహకరించి, శరీరంపై స్పర్శ తెలియని అనుమానాస్పద మచ్చలు ఉంటే సర్వే బృందానికి తెలియజేసి పరీక్షలు చేయించు కోవాలని కోరారు.సర్వేలో ఆశా కార్యకర్తలు, ఎంపిక చేసిన పురుష ఆరోగ్య కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శించి కుటుంబ సభ్యులను పరీక్షిస్తారని తెలిపారు. అనుమానిత కేసులను గుర్తించి పీహెచ్‌సీ వైద్య బృందం ద్వారా మరోసారి పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే ఎండీటీ (బహుళ ఔషధ చికిత్స) అందిస్తారని చెప్పారు.కుష్ఠు వ్యాధికి పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితం అని, తొలిదశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ రాధిక, డీపీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, డీఎన్ఎంఓ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఎంపీహెచ్‌ఈఓ సుధాకర్ రాజు, డీఈఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
08- 09 - 2026

## శ్రావణ సోమవారం వేళ మిట్ట మల్లేశ్వరస్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో వెలసిన ప్రసిద్ధ పురాతన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర,శివ స్వాముల ఆధ్వర్యంలో వేడుకలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి పంచామృతాభిషేకం, భస్మాభిషేకం,భీష్మాభిషేకంతో పాటు సహస్రనామ అష్టోత్తర శతనామావళి,లింగాష్టక పఠనాలతో విశేష పూజా కైంకర్యాలు జరిపారు. అనంతరం మిట్ట మల్లేశ్వరుడు భక్తులకు ప్రత్యేక అలంకారంలో దర్శనమి చ్చారు. ఆలయంలో ప్రతిరోజూ నిత్య ధూప,దీప,నైవేద్యాలు శాస్త్రోక్తంగా జరుగుతాయని, శ్రావణ సోమవారం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,దేవాదాయ శాఖ అధికారులు,పట్టణ ప్రముఖులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైవీయూ అవార్డు గ్రహీతలకు వీసీ ప్రశంసలు



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడంపై విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ వారిని అభినందించారు. పర్యావరణ శాఖ ఆచార్యులు తుమ్మల చంద్రశేఖర్, జన్యుశాస్త్రంజన్యుక్రమణిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎల్. దాక్షాయిని, లలితకళల విభాగాధిపతి కోట మృత్యుంజయరావు సోమవారం వీసీని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న సందర్భంగా వీసీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు. అవార్డులను స్ఫూర్తిగా తీసుకుని తమ శాఖల ప్రగతితో పాటు యోగి వేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## రాయచోటి నియోజకవర్గానికి రూ.2 కోట్ల తాగునీటి పనులు

- 90 అభివృద్ధి పనులకు

పరిపాలనా అనుమతులు



**రాయచోటి, మన జనప్రగతి, సెప్టెంబర్ 07:–** రాయచోటి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.1.99 కోట్లతో 90 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంత్రి విజ్ఞప్తి మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ పనులకు అనుమతులు మంజూరు చేశారు. చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, రాయచోటి, సంబేపల్లి మండలాల్లో కొత్త బోర్లు, మోటార్లు, పంపులు, పైప్‌లైన్ల ఏర్పాటు, పాత తాగునీటి పథకాల సామర్థ్యం పెంపు, దెబ్బతిన్న పరికరాల మార్పిడి వంటి పనులు చేపట్టనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు ఈ-పోర్టల్ ద్వారా దరఖాస్తు తప్పనిసరి

### - బొమ్మనహల్ మండల సబ్ ఇన్స్పెక్టర్,నబిరసుల్



**బొమ్మనహల్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** వినాయక మండపాలు ఏర్పాటు చేసి వినాయక చవితి పండుగను జరుపుకునే ఉత్సవ కమిటీలు పోలీసుల శాఖ ప్రారంభించిన ఈ-పోర్టల్ ద్వారా అనుమతులు పొందడం తప్పనిసరి అని బొమ్మనహల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ నబిరసుల్ తెలిపారు,అనంతరం స్థానిక విలేకరులతో సబ్ ఇన్స్పెక్టర్ నబిరసుల్ మాట్లాడుతూ..డబ్బులు చెల్లించకుండా గణేష్ ఉత్సవ్. నెట్ లోకి వెళ్లి న్యూవ్ అప్లికేషన్‌పై క్లిక్ చేసి మొబైల్ నంబర్,ఓటీపీతో నమోదు చేయాలన్నారు,అదేవిదంగా కమిటీ సభ్యుల వివరాలు,స్థలం, విగ్రహం ఎత్తు,ఉత్సవ రోజులు, నిమజ్జనం రూట్ వివరాలు నమోదు చేయాలని సూచించారు,పోలీస్ శాఖ బృందం స్థల పరిశీలన చేసి నిబంధనలను తనిఖీ చేస్తుందన్నారు,అనంతరం లభించే క్యూ ఆర్ కోడ్‌తో డిజిటల్ ఎన్‌వోసీ జారీ అవుతుందని తెలిపారు,ఈ ప్రక్రియ పూర్తయితేనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు,రహదారులకు,ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని,సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని,పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,సౌండ్ సిస్టమ్ పరిమితిగానే వినియోగించాలని,మూడు రోజులకే నిమజ్జనం పెట్టుకోవాలన్నారు,అంతకు మించి లేదన్నారు, ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదన్నారు,ముందస్తు అనుమతి లేకుండా ఏర్పాటు చేసే మండపాలపై చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ నబిరసుల్ హెచ్చరించారు.

## పోలీస్ ఉద్యోగార్థుల ఉద్యమానికి సిపిఎం మద్దతు



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** వివిధ జిల్లాల నుండి కాకినాడ నగరానికి వచ్చి పోలీస్ ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న యువకుల ఉద్యమానికి సిపిఎం కాకినాడ రూరల్ కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. నగరంలో వివిధ కోచింగ్ సెంటర్స్ లో శిక్షణ పొందుతున్న వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ను ముట్టడించారు. పదహారు వందలు కాదు,పదివేల పోస్టులు తీయాలని,వయోపరిమితిని పెంచాలని నిరుద్యోగ యువత చేస్తున్న న్యాయ సమ్మతమైన డిమాండ్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ ఉద్యమాలు ఉద్దేశించి సిపిఎం రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు, నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, చింతపల్లి అజయ్ కుమార్, తొట్టిపూడి రాజా, సిహెచ్ విజయకుమార్ మాట్లాడారు. పేద కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసుకుని కుటుంబాలు అర్థాకలితో ఉంటూ తమ పిల్లలను నగరానికి పంపించి ఉద్యోగంతో వస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారనీ, ఇక్కడికి వచ్చిన యువకులు కూలీ పనులు చేసుకుంటూ అతికష్టంతో శిక్షణ పొందుతూ శారీరక మానసిక శ్రమను ధారపోస్తున్నారని, ఉద్యోగాలు నోటిఫికేషన్ కోసం కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు రాజకీయ ఉద్యోగాలు సంపాదించి వాళ్ళ పిల్లల రాజకీయ భవిష్యత్తు కోసం ఆరాటపడుతున్నారేగానీ నిరుద్యోగులు ఆకలి మాత్రం చూడ్డం లేదని విమర్శించారు. పోలీస్ నోటిఫికేషన్ ఇచ్చేవరకు పట్టువదలని పోరాటాన్ని చేపట్టాలని నిరుద్యోగులకు సూచించి, వారి పోరాటాలకు సీపీఎం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి..వ్యక్తిగత ఆరోపణలు సరికాదు

### - మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పార్టీ ఆదేశాలకు అనుగుణంగానే పనిచేస్తానని, అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా ఉంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలు బాధించాయని, తాను ఎప్పుడూ ఎవరినీ అగౌరవపరిచేలా మాట్లాడలేదని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశిస్తే మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేస్తానని, ఇతర ఔత్సాహికులకు అవకాశం కల్పించేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు.వైసీపీ చేనేత విభాగం నాయకులు బండారు సూర్యనారాయణ కుటుంబం పట్ల తనకు గౌరవం ఉందని, తనపై వచ్చిన ఆరోపణలను నమ్మి విమర్శలు చేయడం బాధాకరమని అన్నారు. గతంలో గ్రామాల్లో జరిగిన ఘర్షణలు, హత్యలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పాత ఘటనలను ప్రస్తుత రాజకీయాలకు ముడిపెట్టకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.చెన్నమరాజుపల్లె టీడీపీ నాయకులు రాజువారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గతంలో రాజువారి, నశ్యం కుటుంబాల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఇరు కుటుంబాలు సామరస్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్నాయని తెలిపారు. వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే రాజకీయ విమర్శలు చేయాలని సూచించారు. సమావేశంలో మార్కెట్‌యార్డు ఇన్‌చార్జి చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి డిజె,ఆర్కెస్ట్రాలు నిషేధం: ఎస్ఐ డి.జగదీశ్వర్ రెడ్డి



**లింగాల మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలలోడీజే, ఆర్కెస్ట్రాలపై నిషేధం విధించినట్లు లింగాల ఎస్ఐ డి జగదీశ్వర్ రెడ్డి సోమవారం తెలిపారు. జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథన్ ఆదేశాలమేరకు లింగాల మండలం లో కూడా మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం రోజు ఎటువంటి డీజేలు,ఆర్కెస్ట్రాలు అనుమతి లేదన్నారు. వినాయక చవితి పండగ మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ ఆకాంక్షించారు. నిమజ్జనం రోజు స్వామివారి ఊరేగింపు సందర్భంగా వాహనం నడిపే వాహనదారులు ట్రాక్టర్లు,లారీలు,ఆటో ల వారు కచ్చితంగా లైసెన్సు తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. వినాయక చవితి విగ్రహాల దగ్గర సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని,వినాయక విగ్రహ నిమజ్జనం అయ్యేంతవరకు వాలంటీర్లు కచ్చితంగా తమ మండపం వద్ద ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

## డీఎస్సీపై దుష్ప్రచారం మానుకోవాలి

### • మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య



**ఒంటిమిట్ట మన జనప్రగతి సెప్టెంబరు 07:–** రాష్ట్రంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించిన డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య ఆరోపించారు. డీఎస్సీపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ప్రభుత్వం, సీఐడీ అధికారులు దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు నిర్వహించిన 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీకి దక్కుతుందని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని విమర్శించారు. మరో మూడు నెలల్లో మరో 3,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మంత్రి నారా లోకేష్ ప్రకటించడం పట్ల నిరుద్యోగుల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోందన్నారు. దీనిని ఓర్వలేకే ప్రతిపక్ష నేతలు డీఎస్సీపై దుష్ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. నిరుద్యోగుల జీవితాలతో రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కొమర వెంకట నరసయ్య హెచ్చరించారు.

## దేవాదాయ భూముల 30 ఏళ్ల వేలాన్ని రద్దు చేయాలి

### - ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన రైతు,కౌలు రైతుల సంఘాల నాయకులు



**వజ్రకరూరు మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** వజ్రకరూరు మండల పరిధిలోని గొల్లపాలెం, కమలపాడు గ్రామాల్లో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన దేవుడి మాన్యం భూములను 30 ఏళ్ల కాలానికి బహిరంగ వేలం వేయాలన్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. దేవుడి మాన్యం భూములను సుదీర్ఘ కాలానికి వేలం వేయడం వల్ల స్థానిక పేద, కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 30 ఏళ్ల పాటు భూములను వేలం వేయడం ద్వారా స్థానిక రైతులకు సాగు అవకాశాలు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక కౌలు రైతుల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు. దేవాదాయ శాఖ విడుదల చేసిన వేలం ప్రకటనను తక్షణమే వెనక్కి తీసుకుని, స్థానిక పేద, కౌలు రైతులకు న్యాయం చేయాలని వారు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముస్తూరు వెంకటేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరుపాక్షి, కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షుడు రామాంజనేయులు, సంఘాల ప్రతినిధులు పెద్దన్న, వీరప్ప, శిక్షావలి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటం ఎక్సైజ్ స్టేషన్ తరలింపు నిలుపుదల చేయాలి

### - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల జేఏసీ ఫిర్యాదు



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబరు 07:–** సిద్ధవటంలో 1964 నుంచి కొనసాగుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఒంటిమిట్టకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని మండల జేఏసీ సభ్యులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల జేఏసీ అధ్యక్షుడు బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ..సిద్ధవటం గతంలో జిల్లా పరిపాలనా కేంద్రంగా కొనసాగిందని,ప్రస్తుతం అట్లూరు,ఒంటిమిట్ట,సిద్ధవటం,నందలూరు మండలాలకు సంబంధించి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. నందలూరు అన్నమయ్య జిల్లాలో ఉన్న సమయంలో ఎక్సైజ్ పరిధిని రాజంపేటకు బదలాయించారని తెలిపారు. ప్రస్తుతం సిద్ధవటంలో కొనసాగుతున్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఒంటిమిట్టకు తరలించనున్నట్లు సమాచారం రావడంతో, తరలింపు నిర్ణయాన్ని నిలుపుదల చేసి స్టేషన్‌ను సిద్ధవటంలోనే కొనసాగించాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎక్సైజ్ స్టేషన్ తరలింపుతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు మల్లు వెంకట సుబ్బారెడ్డి, పాలెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామట్లపల్లెలో ప్రజలతో పోలీస్ సభ



**లింగాల మన జనప్రగతి సెప్టెంబర్ 07:–** మండల పరిధిలోని రామన్నూతలపల్లె గ్రామంలో సోమవారం ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గ్రామస్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, సామరస్య వాతావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, బ్యాంక్ వివరాలు,ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని గ్రామ ప్రజలకు సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 అనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలో గంజాయి,బెల్ట్ షాపులు,నాటుసారా,ఇతర అక్రమమత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు ఉంటాయని, సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమైన శ్రీకాంత్ రెడ్డి





**గాలివీడు మన జనప్రగతి న్యూస్ సెప్టెంబర్ 07:-**గాలివీడుమండలం అరవీడు గ్రామం పెద్దూరు కస్పాలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలతోఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలతో సరదాగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై నాయకులు,కార్యకర్తలతో శ్రీకాంత్ రెడ్డి విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలవాలని సూచించారు.ప్రజలతో మమేకమే విజయానికి మార్గం అనే భావనతో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు ఆయనతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.**ఫాజిల్ బాష ఇచ్చిన తేనీటి విందులో శ్రీకాంత్ రెడ్డి** వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియా కార్యకర్త ఫాజిల్ బాష అరవీడు కస్పా పెద్దూరులో ఇచ్చిన తేనీటి విందులో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.సాదిక్ బాష,ఇలాస్ ఖాన్ ల నివాసాలకు కూడా శ్రీకాంత్ రెడ్డి వెళ్లారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి,పంచాయతీ రాజ్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి,కాపు నాయకులు వేణుగోపాల్,వెంమహమ్మద్ ముఫసిర్,నిజాం వలీ,శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, చిన్నకోట్ల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

# మహిళా భద్రతపై ‘అభయ‘ అవగాహన సదస్సు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:**స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 సంయుక్త ఆధ్వర్యంలో ‘అభయ‘ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బయటకు వెళ్లే విద్యార్థినులు,మహిళలు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ,అభయ వాలంటీర్ కరీమున్నీసా మాట్లాడుతూ బయటకు వెళ్లే సమయంలో అమ్మాయిలు పాటించాల్సిన కీలక సూచనలను వివరించారు.బయటకు వెళ్లేటప్పుడు ప్రయాణ వివరాలను కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు తప్పనిసరిగా తెలియజేయాలని రాత్రివేళల్లో ఒంటరి ప్రయాణాలు మానుకొని,సురక్షితమైన మార్గాలను మాత్రమే ఎంచుకోవాలన్నారు.మొబైల్ ఫోన్లలో అత్యవసర ఎస్ఓఎస్ ఫీచర్‌ను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని అపరిచితులతో ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత వివరాలను పంచుకోకూడదని ప్రైవేట్ క్యాబ్ లేదా ఆటో ఎక్కినప్పుడు వాహనం నంబరు,వివరాలను కుటుంబ సభ్యులకు షేర్ చేయాలన్నారు.ఏదైనా అసౌకర్యం లేదా ప్రమాదం అనిపిస్తే వెంటనే జనం ఉన్న సురక్షిత ప్రదేశానికి చేరుకుని సహాయం కోరాలని అత్యవసర సమయాల్లో జాతీయ హెల్ప్‌లైన్ నంబర్ 112కు డయల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చును అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనీతతో పాటు కళాశాల విద్యార్థినులు,అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తు చేసుకునే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలి: ఎంపీడీఓ బి.కిరణ్ మోహన్ రావు



**చెన్నూరు మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**చెన్నూరు మండలంలో గ్రామ పంచాయతీల పరిధిలో స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో పెన్షన్ కు దరఖాస్తు చేసుకునే వారిని ఎటువంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని ఎంపీడీవో బి కిరణ్ మోహన్ రావు స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బందికి సూచించారు, సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో స్వర్ణ గ్రామ కార్యాలయ డిజిటల్ అసిస్టెంట్లు ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు, సమావేశంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూసెప్టెంబర్ 7 నుంచి 16 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు, భరోసా నూతన పెన్షన్లకు అర్హులైన వారు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 16వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బి కిరణ్ మోహన్రావుతెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఇతర అర్హత కలిగిన వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.సంబంధిత స్వర్ణ గ్రామం (సచివాలయాలలో) దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని అవసరమైన పత్రాలతో దరఖాస్తులను సమర్పించాలని వారు తెలిపారు. దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసి ఈ కేవైసీ పూర్తి చేసిన అనంతరం రసీదు అందజేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి 21 వరకు పరిశీలన ఉంటుందని, సెప్టెంబర్ 22 నుంచి 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. అర్హత సాధించిన వివరాలను తదుపరి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని, ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిన అనంతరం పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. అన్ని రకాల పింఛన్లకు ఆధార్ కార్డు రైస్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రము తప్పనిసరిగా ఉండాలని, వితంతువులకు భర్త మరణ ధ్రువీకరణ పత్రము, వికలాంగులు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యాన్ని చూపించే సదరం ధ్రువీకరణ పత్రము సమర్పించాలని తెలిపారు. సోమవారం నుంచి స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో దరఖాస్తు ప్రక్రియ మొదలైంది అన్నారు, కావున అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు స్పష్టం చేశారు.

# దుస్థితిలో ప్రభుత్వ బడి..పూర్వ విద్యార్థులు,దాతలకు ఆవేదనతో విన్నపం

- పైకప్పు కూలే ప్రమాదం..తాగునీరు, మరుగుదొడ్లు కరువు
- ‘మన బడి - మన ఊరు’ స్ఫూర్తితో పునర్నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి



**వజ్రకరూరు మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల దుస్థితికి చేరుకుంది. విద్యార్థులకు అక్షరజ్ఞానం అందించి, వందలాది మందిని ఉన్నత స్థానాలకు చేర్చిన ఈ పాఠశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. పైకప్పు కూలిపోయే ప్రమాదకర పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు,ఉపాధ్యాయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాలలో తాగునీరు,మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాటు గోడలకు పెయింటింగ్ కూడా లేకపోవడం దుస్థితికి అద్దం పడుతోంది.పాఠశాల అభివృద్ధిపై గ్రామ విద్యా కమిటీ చైర్మన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,సంబంధిత అధికారులు పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.గతంలో ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, స్థానికులు, దాతలు ముందుకు వచ్చి తమవంతు ఆర్థిక సహాయం అందించాలని పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. చిన్నచిన్న విరాళాలు కూడా కలిస్తే పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించవచ్చని పేర్కొంది. ‘మన బడిమన ఊరు’ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్పందించి, పాఠశాలను రాబోయే తరాలకు సురక్షితమైన విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరింది.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**ప్లాస్టిక్ రహిత పులివెందులే లక్ష్యం: పులివెందుల మున్సిపల్ కమిషనర్ శివ తనూజ**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:** పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు,నిల్వలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తప్పవని పులివెందుల మున్సిపల్ కమిషనర్ శివ తనూజ స్పష్టం చేశారు.ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు మునిసిపల్ కమిషనర్ వెల్లడించారు.పట్టణంలోని వాణిజ్య సముదాయాలు,దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై అధికారులు నిరంతర నిఘా ఉంచుతారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ కవర్లు విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.వ్యాపారులు,ప్రజలు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా పక్కనబెట్టి గుడ్డ సంచులు,జనపనార సంచులు మరియు పునర్వినియోగ బ్యాగులను మాత్రమే వాడాలని పిలుపునిచ్చారు.వ్యర్థాలను రోడ్లు,డ్రైనేజీల్లో వేయకుండా తడి-పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని,పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.“ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించండి పర్యావరణాన్ని పరిరక్షించండి“ అనే నినాదంతో పట్టణ ప్రజలంతా ముందుకు సాగాలని ఆయన కోరారు.

# ట్రాక్టర్ ట్రాలీల వెనక రేడియం స్టిక్కర్లు అతికించాలి



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా చిట్వేలి పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్ ట్రాలీలపై చిట్వేలి పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ట్రాక్టర్ ట్రాలీల వెనుక వైపు రిఫ్లెక్టివ్ (రేడియం) స్టిక్కర్లు లేకుండా రహదారులపై తిరుగుతున్న 5 ట్రాక్టర్ ట్రాలీలను చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గుర్తించి సీజ్ చేయడం జరిగింది. సదరు వాహనాలపై నిబంధనల ప్రకారం జరిమానా విధించారు. రాత్రి సమయాల్లో రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు లేకుండా ట్రాక్టర్ ట్రాలీలు ప్రయాణించడం వలన వెనుక నుంచి వచ్చే వాహనదారులకు అవి సక్రమంగా కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రతి ట్రాక్టర్ ట్రాలీకి వెనుక వైపున తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని వాహన యజమానులు, డ్రైవర్లకు సూచించారు. చిట్వేలి ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తమ వాహనాలకు అవసరమైన రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, లైట్లు మరియు ఇతర భద్రతా పరికరాలను సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై ఇకపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉత్తమ పనితీరు కనబరిచినప్పుడే అవార్డులు సాధ్యం: వేంపల్లె హెచ్.ఎం శ్రీనివాసరెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**ప్రభుత్వ శాఖల్లో పనిచేసే వారు ఎవరైనా ఉత్తమ పనితీరు కనపరచినప్పుడే అవార్డులు సాధ్యమవుతాయని వేంపల్లి తలిశెట్టి సుబ్రహ్మణ్యం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన హిందీ ఉపాధ్యాయురాలు లతాను తోటి ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గృహిణిగా, ఉపాధ్యాయురాలుగా, పాఠ్యాంశాల రచయితగా, సాంస్కృతిక కార్యకలాపాలలో తనదైన శైలి కనబరచి పలువురికి ఆదర్శంగా నిలిచిన లతా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు తగినవారని పేర్కొన్నారు. ఈ అవార్డు తమ పాఠశాలకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు లత సేవలను కొనియాడారు. పాఠశాల ఒక కుటుంబంలా, సహోద్యోగులు కుటుంబ సభ్యులుగా,విద్యార్థులు తమ పిల్లలుగా భావిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సేవలు హర్షించదగినవన్నారు. కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములలో ప్రజలకు పోలీసుల అవగాహన


- మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై ఎస్.ఐ ప్రవీణ్‌కుమార్ సూచనలు
- ప్రశాంత ఎన్నికలకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి



**వేముల మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేముల మండల కేంద్రంలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మండల్ ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... మహిళలపై జరిగే నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వారి భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింక్‌లకు స్పందించవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పక పాటించాలని ఎస్ఐ సూచించారు. ఎలాంటి గొడవలు, వివాదాలకు తావివ్వకుండా సంయమనం పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలను చాలా వరకు అరికట్టవచ్చని ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# పరిశీలనకు నిలిచిన వృద్ధి గణాంకాలు

**- సంస్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వెసులుబాటే వృద్ధికి బలం**



**న్యూఢిల్లీ, మన జనప్రగతి, సెప్టెంబర్ 07:-** చమురు ధరల ఒత్తిడి ఉన్నప్పటికీ ఏప్రిల్‌జూన్ 2026 త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి సాధించడం వాస్తవిక ఫలితమేనని డాక్టర్ సౌరభ్ గర్గ్, డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు. వాహన విక్రయాలు, బ్యాంకు రుణాలు, ఎగుమతులు, జీఎస్టీ వసూళ్లు వంటి పలు సూచీలు ఆర్థిక వ్యవస్థ బలంగా కొనసాగుతున్నట్లు వెల్లడిస్తున్నాయని తెలిపారు.గత కొన్నేళ్లలో చేపట్టిన మౌలిక వసతుల పెట్టుబడులు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జీఎస్టీ, ఇన్సాల్వెన్సీ కోడ్ వంటి సంస్కరణలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని అందించాయని వివరించారు. 2022-23 నుంచి కేంద్ర మూల ధన వ్యయం 65 శాతం పెరగడం కూడా వృద్ధికి తోడ్పడిందన్నారు.చమురు ధరల పెరుగుదల సమయంలో ప్రభుత్వం ఆ భారాన్ని నేరుగా గృహాలు, పరిశ్రమలపై మోపకుండా ఆర్థిక వెసులుబాటును వినియోగించిందని పేర్కొన్నారు. భారత్ రేటింగ్‌ను BBBG నుంచి A`కి పెంచిన జపాన్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ కూడా జీఎస్టీ, డిజిటల్ మౌలిక వసతులు, తగ్గిన మొండి బకాయిలు, ఆర్థిక క్రమశిక్షణ వంటి అంశాలను గుర్తించిందన్నారు.వృద్ధికి గతంలోనూ గృహ పొదుపులు, రుణాల పెరుగుదల, పెట్టుబడులు, వనరుల ప్రవాహం వంటి భిన్నమైన చోదక శక్తులు పనిచేశాయని తెలిపారు. 2023-24 నుంచి 2025-26 మధ్య కొత్త సిరీస్‌లో సగటు వృద్ధి 7.4 శాతంగా ఉండటం, గణాంకాలను కావాలనే మార్చుతున్నారనే ఆరోపణలకు ఆధారం లేదని స్పష్టం చేశారు.రచయితలు:- డాక్టర్ సౌరభ్ గర్గ్, డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి..!

## 2029 విజయానికి ఇవే పునాది: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:-** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి పునాది వేయనున్నాయని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం కడప పట్టణంలోని కడప కన్వెన్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన, కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా నిర్వహించిన జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కమిటీ కార్డు కలిగిన పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థిత్వాలను ఖరారు చేస్తామని రాచమల్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై నిబద్ధతతో పనిచేసే కార్యకర్తకు పార్టీ టికెట్ ఇచ్చి అభ్యర్థిగా నిలబెడతామని చెప్పారు. స్థానికంగా తెలుగుదేశం ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. **పార్టీ మారే వారికి టికెట్లు ఇవ్వొద్దు**ఎన్నికల్లో గెలిచిన అనంతరం పార్టీ మారే వ్యక్తులకు ఇకపై టికెట్లు ఇవ్వకూడదని రాచమల్లు స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నిజమైన కార్యకర్తలను గుర్తించి వారికి అవకాశాలు కల్పించాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతికూల పరిస్థితుల్లోనూ మొక్కవోని ధైర్యంతో పార్టీ కోసం పోరాడుతున్నారని అన్నారు. అదే స్ఫూర్తితో స్థానిక నాయకత్వం, కార్యకర్తలు కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పనిచేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలకు తాము కొండంత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. **కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం**ప్రతి ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్తలు కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని రాచమల్లు కోరారు. కార్యకర్తలను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో వార్డు మెంబర్ స్థాయి నుంచి మున్సిపల్ చైర్మన్ స్థాయి వరకు సుమారు 480 మంది పార్టీ కమిటీ కార్డు కలిగిన వారికి పార్టీ టికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన వారికి ఎన్నికల్లో అవకాశం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అధికార పార్టీ, ప్రభుత్వ యంత్రాంగం, పోలీసుల నుంచి ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా రాజకీయంగా ఎదుర్కొని పార్టీ విజయానికి కృషి చేస్తానని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డికి హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, వివిధ హోదాల్లో కొనసాగుతున్న నేతలు, మహిళానాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పులివెందుల సబ్‌డివిజన్‌లో సెప్టెంబర్ 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు

## • సభలు,సమావేశాలు,ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి: డీఎస్పీ బి.మురళి నాయక్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 07:-** పులివెందుల సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 1861 పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉంటుందని పులివెందుల డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) బి.మురళి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ ఆమోదంతో జారీ చేసిన ఈ ఉత్తర్వులు సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30,2026 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు,ఇతర సంస్థలు,ప్రజా సంఘాలు నిర్వహించే సభలు,సమావేశాలు, ర్యాలీలు,ఊరేగింపుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా,ప్రజా ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి సభలు,సమావేశాలు,ధర్నాలు లేదా ఊరేగింపులు నిర్వహించాలనుకున్నా నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల వద్ద ముందుగానే లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలని నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

# ఆదోని మండలాన్నీ కరువు మండలంగా ప్రకటించాలి: సీపీఎం డిమాండ్




**ఆదోని మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**కర్నూలు జిల్లాతో పాటు ఆదోని మండలం2ను ప్రభుత్వం తక్షణమే కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి కే. లింగన్న, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే. రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 10వ తేదీన ఆదోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం పాండవగల్లు గ్రామంలోని బాలయ్యగారి మూర్తి, కొండగౌని నాగరాజు తదితర రైతుల పొలాలను పార్టీ నాయకులు పరిశీలించారు. నాయకులు మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలన్నీ ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు ఎకరాలు సాగు చేసిన కౌలు రైతు నాగరాజు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టినా, కనీసం కౌలు కూడా తిరిగిరాని దుస్థితి నెలకొందని అన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ప్రధాన డిమాండ్లు తెలిపారు. ఆదోని మండలం2ను కరువు మండలంగా ప్రకటించి, ఎకరాకు రూ.50,వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి. అర్హులైన పేద కుటుంబాలకు 14 రకాల నిత్యావసర సరుకులు, కరువు పెన్షన్లు పంపిణీ చేయాలి. ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచి, దినసరి వేతనంగా రూ. 700 చెల్లించాలని డిమాండ్ చేసారు. సీపీఎం నాయకులు పాండురంగ, శాఖ కార్యదర్శులు గోవిందు, హనీఫ్ బాషా, మాజీ ఉపసర్పంచ్ తిక్కయ్య, పార్టీ సభ్యులు నర్సిరెడ్డి, భీమాంజి, హనుమంతరెడ్డి, రైతులు చిన్న హనుమంతు, నాగరాజు, బి. మూర్తి, ఉలిగరాజు, గోపాల్ రెడ్డి, అంజనేయ, దేవయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

## • బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 07: -** విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో దాదాపు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, దీంతో సుమారు 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని రవికుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో పలు కళాశాలలు విద్యార్థులకు ధ్రువపత్రాలు, బదిలీ ధ్రువపత్రాలు ఇవ్వడంతో పాటు కొత్త ప్రవేశాలను కూడా నిలిపివేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాలు, గురుకులాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా ధర్నా నిర్వహించేందుకు ప్రయత్నించగా అధికారులు అడ్డుకున్నారని తెలిపారు. అనంతరం ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన రవికుమార్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులతో ఉద్యమాలను అణచివేయాలని ప్రభుత్వం చూస్తే భయపడేది లేదని రవికుమార్ యాదవ్ స్పష్టం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు, ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్, రాష్ట్ర నాయకులు మహేష్, సింధు రెడ్డి, నాయకులు ఓబుల్ రెడ్డి, అనంత రెడ్డి, హర్షిత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

## బీసీ భవన్‌లో కదం శ్రీనివాసరావు, మండల రామాంజనేయులకు సత్కారం



**మార్కాపురం, మన జనప్రగతి సెప్టెంబర్ 07:-** నూతన మార్కాపురం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న బీసీ మిత్రులు కదం శ్రీనివాసరావు, మండల రామాంజనేయులు వాల్మీకిలను సోమవారం సాయంత్రం స్థానిక బీసీ భవన్‌లో ఘనంగా సన్మానించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, కార్యవర్గ సభ్యుడు ఎల్లూరి రంగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా అందుకున్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలు, గ్రామాల అభివృద్ధికి ఇద్దరూ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఇటీవల ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందిన కదం శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేశానన్నారు. ఇకపై బీసీల అభివృద్ధి కార్యక్రమాలకు మరింత సమయం కేటాయిస్తానని తెలిపారు. మండల రామాంజనేయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించి ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లకుండా ప్రోత్సహించామని తెలిపారు.

భవిష్యత్తులో బీసీ సంఘ కార్యక్రమాలకు అండగా ఉంటానన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర వర్గాలను కలుపుకొని ప్రాంత అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. బీసీ భవన్ ద్వారా అన్ని వర్గాల అవసరార్థులకు సేవలు అందించేందుకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ దేవుండ్ల బాలయ్య, పాలెం చెంచయ్య, బీజేపీ నాయకుడు మొర్రిబోయిన చిన్నయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, వాల్మీకి సంఘ నాయకులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, ఈర్ల రాజశేఖర్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కనపడలేదా..వినపడలేదా..?

## - స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగుల ఆత్మఘోష ర్యాలీ




**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 07:-**నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయడంతో పాటు ఏఏఎస్‌ను తక్షణమే అమలు చేయాలని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి నాగార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జీవో ఎంఎస్ నంబర్ 11ను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం సోమవారం కడప నగరంలోని మహావీర్ సర్కిల్ నుంచి ఉద్యోగులు ఆత్మఘోష ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వరకు ర్యాలీగా చేరుకుని, సెల్‌ఫోన్ లైట్లు వెలిగిస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను వారు వెల్లడించారు. నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఏఏఎస్‌ను తక్షణమే అమలు చేయాలని, ప్రొబేషన్ ఆలస్యమైన కాలానికి సంబంధించిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రతి ఉద్యోగికి కనీస మూలవేతనం రూ.30 వేల కంటే తక్కువ కాకుండా ప్రమోషన్ చానల్ కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో ఎంఎస్ నంబర్ 11ను రద్దు చేయడంతో పాటు విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను మూడు నెలల్లోగా అందించాలని, కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని కోరారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులను చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. చర్చలు సఫలం కాకపోతే కడప వేదికగా రాయలసీమ జిల్లాల ఉద్యోగులను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174